క్లుప్తంగా

సీతారాం ఏచూరికి నివాళి



వెంకటాపురం(ఎం): సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపై సీపీఎం నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అలువాల అయిలయ్య, రెడ్డి రామస్వామి, పసుల కోటయ్య, ఎనబోతుల సాంబయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కన్వీనర్‌గా సతీశ్



గోవిందరావుపేట: భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్‌గా మార్క సతీశ్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం తెలిపారు. ఈ మేరకు శనివారం సతీశ్‌కు నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు పాటు పడాలని సూచించారు. కన్వీనర్ సతీశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా ముకుందరెడ్డి



ములుగు రూరల్ : పీఆర్టీయూ ములుగు మండల అధ్యక్షుడిగా సానికొమ్ము ముకుందరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ మేరకు శనివారం పీఆర్టీయూ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి శివప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడిగా రమేష్, ఉపాధ్యక్షులుగా పూర్ణచందర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పద్మజ, కార్యదర్శిగా గుగులోత్ రజిత, కార్యదర్శిగా తిరుపతిరెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ. వెంకటేశ్వరెడ్డి, కాసర్ల రమేశ్, యాకూబ్‌రెడ్డి, పిట్టల మల్లయ్య, ఎన్నికల అధికారి రాజయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఆటోయూనియన్ నూతన కమిటీ ఎన్నిక



ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారం సమ్మక్క–సారలమ్మ ఆటో యూనియన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జీడీ రాజు, ఉపాధ్యక్షుడిగా గజ్జల రాజశేఖర్, కార్యదర్శిగా నల్లమొక్క శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గజ్జల సంపత్, కోశాధికారిగా కర్ణాలా నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కడారి మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు భూక్య శ్యామ్, డ్రైవర్లు, సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ నిఘాలో గణేశ్ మండపాలు



గోవిందరావుపేట: మండలంలోని గ్రామాల్లోని గణేశ్ మండపాల వద్ద పస్రా ఎస్సై అచ్చ కమలాకర్ తన సిబ్బందితో ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా నవరాత్రులను నిర్వహిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి 70కి పైగా వినాయక మండపాలు ఉన్నాయి. ఇప్పటికే గణేశ మండపాల వద్ద పెట్రోలింగ్‌తో పాటు 16న జరిగే నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మండలంలోని అన్ని గణేష్ విగ్రహాలను చల్వాయి గౌరారం చెరువులో నిమజ్జనం జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పూజలు..అన్నదానాలు

● గణేశ్ మండపాల వద్ద సందడి



ములుగు : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ రవీందర్



వెంకటాపురం (ఎం) : పూజలో పాల్గొన్న భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు

ములుగు: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలో మాదర్ వంశీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్యక్రమానికి ములుగు డీఎస్పీ నలువాల రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని డీఎస్పీ కోరుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు కోకిల రాంబాబు, గుగ్గిళ్ల సృజన్, కోకిల మహేష్, ఎంపెల్లి దిలీప్, చింత గణేశ్, గుగ్గిళ్ల సందీప్, బల్గూరి జనార్దన్, కనకం బద్రి, క్రాంతి, యువరాజ్, లింటు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం : వినాయకుడి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని స్థానిక ఎస్సై తాజొద్దీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రామాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావుశర్మ నిర్వహించారు. అనంతరం గణపతి కమిటీ వారు ఎస్సైని సత్కరించారు. నిమజ్జనం ఈనెల 16న జరుపుకోవాలని భజన భక్తమండలి సభ్యులకు సూచించారు. అలాగే బొడ్రాయి వద్ద 108 ప్రసాదాలను గణపతి దేవుడికి సమర్పించగా ఎస్సై హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని రజక బజార్‌లో వినాయక మండపం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మంగపేట : మండల కేంద్రంలోని టీచర్స్‌కాలనీ, కోమటిపల్లి క్రాస్‌రోడ్, రమణక్కపేట, మల్లూరులోని మామిడిగూడెం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నిర్వాహకులు దాతలసాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ రకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు.



ఏటూరునాగారం : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై తాజొద్దీన్



ఏటూరునాగారం : బొడ్రాయి వద్ద 108 ప్రసాదాలను గణపతికి సమర్పించిన దృశ్యం

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయిలో అభయాంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం భక్తులకు మహాన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. దాత రెడ్డబోయిన మల్లయ్య స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. అన్నదాన కార్యక్రమంలో దాదాపు 400 మంది భక్తులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు నరాల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



గోవిందరావుపేట : అన్నదాన కార్యక్రమంలో భోజనం చేస్తున్న భక్తులు

ఘనంగా లక్ష్మిగణపతి హోమం

వాజేడు: మండల కేంద్రంలోని సిద్ధి వినాయక మంటపం వద్ద శనివారం లక్ష్మిగణపతి హోమం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో ఏర్పాటు చేసిన హోమగుండం ముందు భక్తులు సతీసమేతంగా కూర్చున్నారు. అర్చకులు హోమం జరిపిస్తుండగా జంటలు పూజలో పాల్గొన్నారు. మండలంలోని కొప్పుసూరులో భక్తులకు వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



వెంకటాపురం(కె)లో..



మంగపేటలో..



వాజేడు: కొప్పుసూరులో..



వెంకటాపురం(ఎం)లో..



వాజేడు: హోమంలో పాల్గొన్న భక్తులు

రోడ్డు పనులు పూర్తి చేయాలి



శివాలయం సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు, యువకులు

వెంకటాపురం(కె): మండల కేంద్రం నుంచి ఎదిర వరకు ఉన్న ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి పనులు పూర్తి చేయాలని కోరుతూ కేంద్రంలోని శివాలయం గుడి సెంటర్‌లో ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి పై బైఠాయించి గ్రామస్తులు, యువకులు రెండు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. రోడ్డు పనులు ప్రారంభించి ఏడాది కాలం గడుస్తున్నా కాంట్రాక్టర్ నేటి వరకు రోడ్డు పనులు పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై మెటల్ పోసి వదిలిపెట్టడంతో వాహనాల రాకపోకతో దుమ్ము విపరీతంగా వస్తోందని, దీంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు పూర్తి అయ్యే వరకైనా కాంట్రాక్టర్ రోడ్డును ట్యాంకర్‌తో తడిపించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాస్తారోకో చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేశారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఓనం పండుగ

గోవిందరావుపేట: మండలకేంద్రంలోని శ్రీ హరిహర క్షేత్రంలో అయ్యప్పస్వామి ఓనం పండుగను ఆలయ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో ఓనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని ఊరేగింపు నిర్వహించి స్వామి వారికి చక్రస్నానం (జలాభిషేకం) చేయించారు. అనంతరం ఆలయంలో స్వామి వారికి అభిషేకం, పడిపూజ కార్యక్రమం చైర్మన్ పీఎంకే గాంధీ చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సత్యనారాయణ, శోభన్, శివాజీ, రామకృష్ణ, జోగా, రాజు, సదానందం, శివ, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్పస్వామికి చక్రస్నానం చేయిస్తున్న భక్తులు

లైంగికదాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

వెంకటాపురం(కె): ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలో ఆదివాసీ మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్సా నర్సింహమూర్తి మాట్లాడుతూ ఆదివాసీ మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ గూడెల్లో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళపై దాడి జరిగిన వారం రోజుల తర్వాత జైనూరులో ఘర్షణ జరిగితే ప్రభుత్వం అమాయక ఆదివాసీల పై కేసు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ మహిళకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ సందర్భంగా కొమరంభీమ్ ఆదివాసీ మహిళలు మానవహారం చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పోలీసులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మోడెం నాగరాజు, మడకం రవి, రాజేష్, మహేశ్,, ఎట్టి ఝాన్సీ, నారాయణమ్మ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై ఇంటింటి సర్వే



వాజేడు: రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారిణి గ్యానస



వెంకటాపురం(కె): వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

వాజేడు : జ్వరాల తీవ్రతపై మండలంలోని ప్రగళ్లపల్లి, మొరుమూరు గ్రామాల్లో ప్రగళ్లపల్లి పల్లె దవఖాన వైద్యాధికారిణి గ్యానస వైద్య సిబ్బందితో శనివారం వెళ్లి ఇంటింటి సర్వే చేశారు. వైద్యశిబిరం నిర్వహించి 42 మంది రోగులను పరీక్షించి వారికి మందులను పంపిణీ చేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. గర్భిణులతో పాటు బాలింతలు, మధుమేహ వ్యాధిగ్రస్తులను పరీక్షించారు. ఈ సందర్భంగా రోగులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడంతో పాటు ఇళ్లల్లో ప్లాస్టిక్ పరికరాలతో పాటి ఇతర పాత్రల్లో నిల్వ నీటిని ఉంచొద్దన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు వెంకటరమణ, కోటిరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శిబిరాలు

వెంకటాపురం(కె): మండలంలోని నూగూరు, వీరభద్రవరం, చొక్కాల, నూగూరు గ్రామాల్లో శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు స్నేహ, ఆశీష్, సోహెల్, వినయ్, పవన్ , సిబ్బంది మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ కమిటీని ఉపసంహరించుకోవాలి

ములుగు: ఎస్సీ వర్గీకరణకు ఏర్పాటు చేసిన మంత్రి ఉత్తమ్ కమిటీని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జిల్లా కేంద్రంలో శనివారం మాలల ఐక్యవేదిక సమీక్ష సమావేశం గుండాల రఘు అధ్యక్షతన శనివారం నిర్వహించగా ఆయా మాల సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు. మంత్రుల కమిటీలో మాలమంత్రి ఎందుకులేరని ప్రశ్నించారు. మంత్రుల కమిటీలోనే మాలలకు అన్యాయం జరిగితే ఈ కమిటీ మాలలకు తగిన న్యాయం ఎలా చేస్తుందని ప్రశ్నించారు. మంత్రి దామోదర రాజనర్సింహ కమిటీలో ఉన్నన్ని రోజులు మాలలకు న్యాయం జరగదని తెలిపారు. మంత్రుల కమిటీ స్థానంలో సిట్టింగ్ న్యాయమూర్తితో కమిషన్ వేయాలని కోరారు. అనంతరం మాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్‌గా గంపల శివకుమార్, కో కన్వీనర్‌లుగా గుండాల రఘు, జనగాం రవి, కళ్ల రామకృష్ణ, కోమిరే రమేష్, లుకాసు, బండారి చంద్రయ్య, సాధనపల్లి చిట్టిబాబు, కుందమల్ల నాగరాజు, కాట మహేష్, కుక్కల నారాయణ, పత్రి కిరణ్, గౌరవ సలహాదారులుగా నామా కరంచంద్‌గాంధీ, గుల్లగట్టు సంజీవ, పెరుమల్ల వెంటేశ్వర్లును ఎన్నుకున్నారు. అనంతరం యూత్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకుడు జెల్ల ప్రభాకర్, వెంకటేశ్వర్లు, రాంబాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న మాలల ఐక్యవేదిక సభ్యులు

తాడిచర్లలో స్వచ్ఛత పక్షోత్సవాలు

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ ఆవరణలో స్వచ్ఛత పక్షోత్సవాలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జెన్‌కో కోల్ కంట్రోలర్ అధికారి సుబ్రహ్మణ్యం, ఏజెంట్, బాలరాజు, జనరల్ మేనేజర్ మోహన్‌రావుల సూచనలతో, ఏఎమ్మార్ మైన్స్ అధికారులు ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్‌రెడ్డి, కేఎస్ఎన్ మూర్తి, శ్రీనివాస్, సురేష్ బాబు, విశ్వప్రసాద్, రవికుమార్, సూపర్ వైజర్లు కార్మికులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను 15 రోజులలో పాటు జరుపుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలి పారు. మైన్స్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాటాపూర్ గ్రామంలో శనివారం మృతి చెందిన రామగాని లక్ష్మీనారాయణ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి పరామర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని రెడ్డిగూడెంలో ఇటీవల మృతి చెందిన అనంతుల సంపత్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు పులి నర్సయ్య, బాబురావు, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దిడ్డి మోహన్‌రావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ దిలావర్‌ఖాన్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ బందెల తిరుపతి, నాయకులు తడక హరీశ్, పాలకుర్తి బాబు, మేడారం గ్రామ కమిటీ అధ్యక్షుడు సమ్మయ్య పాల్గొన్నారు.



ఎస్ఎస్‌తాడ్వాయి : లక్ష్మీనారాయణ అంత్యక్రియల్లో పాల్గొన్న బడే నాగజ్యోతి

బాధిత కుటుంబానికి చేయూత

వెంకటాపురం(కె): మండలంలోని అబ్బాయిగూడెంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఇల్లు కూలిపోయిన సంగరాజు మల్లమ్మ కుటుంబానికి చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేయూతనందించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, దాతల సహకారంతో బాధిత కుటుంబానికి వంటగిన్నెలు, 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, కొప్పుల వినోద్, రామకృష్ణ, బొల్లే శ్రీకాంత్, బంద రవికుమార్, తోట దుర్గాప్రసాద్, బొల్లే బసవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): బియ్యం, గిన్నెలు అందజేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు



గోవిందరావుపేట : ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గోవిందరావుపేట: మండలంలోని ప్రూట్‌ఫారం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. శనివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ బాధిత కుటుంబాలకు రూ. 15వేలు ఆర్థిక చేయూతగా అందించారని వాటిని నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట నాయకులు చింత క్రాంతి, గుండబోయిన నాగలక్ష్మి, అనిల్ యాదవ్, హనుమంత్ తదితరులు ఉన్నారు.

జియో సేవలకు అంతరాయం

కాళేశ్వరం: మహదేవపూర్ మండల కేంద్రంలో జియో సెల్‌ఫోన్ సేవలకు అంతరాయం కలిగింది. శనివారం సాయంత్రం నుంచి సిగ్నల్స్ లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రి వరకు కూడా సిగ్నల్స్ రాకపోవడంతో అసహనానికి గురయ్యారు. త్వరగా మరమ్మతులు చేసి సేవలను పునరుద్ధరించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వినియోగదారులు వాపోయారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

రేగొండ: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు ఎస్సై సందీప్‌కుమార్ శనివారం అందజేశారు. మండలంలోని భాగిర్థిపేటకు చెందిన జూపాక అవినాష్, కొత్తపల్లిగోరి మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన తిరుపతి సెల్‌ఫోన్లను ఎక్కడో పోగొట్టుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు వివరాలు నమోదు చేసి ఫోన్లని గుర్తించి బాధితులకు అందజేశారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, దొంగతనానికి గురైనా ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని, ఈ పోర్టల్ ద్వారా ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్సై సూచించారు. ఈ సందర్భంగా బాధితులు ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రవీందర్

ఎస్ఎస్‌తాడ్వాయి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పో రాట వారోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిజాం నవాబు ఆగడాలను కమ్యూనిస్టులు ఎదిరించి వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంపిణీ చేశారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి బండారి శ్రీనివాస్, నాయకులు ఈసం నాగేశ్వరరావు, వట్టం రాంబాబు, ఇర్ప నర్సింగరావు, లక్ష్మయ్య, సమ్మయ్య, ప్రసాద్, సుధీర్, అఖిల్, ప్రకాష్, రవి, నర్సయ్య పాల్గొన్నారు.